

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన గౌడ సంఘం సభ్యులు

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ, వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నీకున్న మండల గౌడ సంఘం నాయకులు. సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమం సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కారెంగుల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అడ్వైజర్ కదురు సాంబయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ గౌడ్, వరంగల్ జిల్లా మహబూబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు కక్కెర్ల నాగయ్య గౌడ్, తదితర గౌడ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## బజరంగ్ దళ్ నగర సంయోజక్‌గా కుమ్మరి వినయ్ కుమార్

**- సహ సంయోజక్‌గా కుర్వగడ్డ భాను**

**- బజరంగ్ దళ్ నగర కమిటీ నిర్ణయం**




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్02:** విశ్వహిందూ పరిషత్ , బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బజరంగ్ దళ్ నగర కమిటీని నిర్ణయించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ విభాగ్ సహకార్యదర్శి మఠం రాచయ్య, బజరంగ్ దళ్ విభాగ్ సంయోజక్ గూడెం రమేష్, నాగిళ్ల ప్రభాకర్ మరియు విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు ఏముల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బజరంగ్ దళ్ నగర సంయోజక్ గా కుమ్మరి వినయ్ కుమార్, సహ సంయోజక్ గా కుర్వగడ్డ భాను ని, విద్యార్థి ప్రముఖ్ గా కొక్కు రాము, కొక్కు గణేష్, గోరక్ష సహ ప్రముఖ్ గా ప్రేమ్ కుమార్ మరియు విశ్వనాథ్ ని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ నగర ప్రధాన కార్యదర్శి వాడ్యాల హృషీకేశ్ మరియు మల్లికార్జున అప్ప, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యోతిష్యం దొంగలను పట్టుకుని జైలుకు తరలింపు



**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 2:** మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామంలో గత ఫిబ్రవరి నెలలో స్వాములమని జ్యోతిష్యం చెప్పి మత్తు మందు కలిపిన బొట్టు పెట్టి స్పృహ కోల్పోయేలా చేసి బంగారపు చెవుల పుల్లలు మరియు మాటీలు 04 గ్రాములు విలువ అందాదా 24,000 గలవాటిని దొంగిలించిన వ్యక్తులు అయిన ఆలేటి గణేష్ S/o సైదులు ,మోటం నాగరాజు S/o రాములు, R/o పల్లెగూడెం గ్రామం, ఖమ్మం రూరల్ మండలం ఖమ్మం జిల్లా గార్లను పట్టుకొని వారి వద్దనుండి దొంగిలించిన బంగారు చెవుల పుల్లలు మరియు మాటీలు స్వాధీన పరుచుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి జైలు కు తరలించడం జరిగిందని పెద్దవంగర ఎస్ ఐ క్రాంతికిరణ్ వేలేకరుల సమావేశం లో తెలియచేసినారు



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం



**తొలిఅక్షరం/నర్సంపేట ఏప్రిల్ 2:** డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, ఐ క్యూఏ సి కోఆర్డినేటర్ డా.బైరి సత్యనారా యణ ప్రధాన వక్త గా వ్యవహరించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం.నవీన్ మాట్లాడుతూ.. కళాశాలలో అన్ని విభాగాలు ప్రతి సెమిస్టర్లో బోధనతో పాటు, ఆక్షన్ ప్లాన్ ప్రకారం కొన్ని అదనపు కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాశాల మరియు విద్యార్థుల సర్వతోముఖభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు . కళాశాల ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ బైరి సత్యనారాయణ ఇన్స్టిట్యూషన్ ఆక్షన్ ప్లాన్ లోని అంశాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రతి డిపార్ట్మెంట్, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ , స్పోర్ట్స్ , లైబ్రరీ , టీ ఎస్ కే సి, మహిళా సాధికారిత విభాగం మరియు కెరీర్ గైడెన్స్ లాంటి అంశాలలో చేసిన కార్యక్రమాలను సరైన విదంగా రికార్డు చేస్తూ చేయాల్సిన కార్యకమాలను ప్రతి విభాగం ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని కోరారు.దానితో పాటు రాబోయే విద్య సంవత్సరానికి విద్యార్థుల చేరిక, ఏ.క్యూ.ఏ.ఆర్. లో పొందుపర్చవలసిన అంశాలు,కొత్త బోర్డు అఫ్ స్టడీస్ రూపకల్పన గురించి చర్చించారు. డా.కందాల సత్యనారాయణ,ఎంఎంకె రైముద్దీన్,ఎస్. కమలాకర్,డా. ఎంసోమయ్య,డా.బి.గాయత్రి,డా.రాంబాబు,డా.రాజీరు,రుద్రాణి,రజిత, డా.భూక్య భద్రు,డా.సంధ్య, డా.పూర్ణచందర్, వీరన్న,గణేష్, రమేష్,ఏఓ అనిత,మాధవి,గ్లోరీ, నిజాం,భార్గవి,ఆనందరావు, శ్రీనివాస్,దేవేందర్, లక్ష్మి,దివ్య ఆఫీస్ సిబ్బంది సాల్మన్,వీరన్న, లావణ్య పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంతో ప్రతి పేదవాడికి కేంద్రం ఉచిత బియ్యం అందజేయడం ముఖ్య లక్ష్యం

**• నెక్కొండ మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు నాయిని అనూష - అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో గంట రవికుమార్ అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి డా,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచనలు మేరకు నెక్కొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నాయిని అనూష- అశోక్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నాం సన్నబియ్యం మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యమే ఇందులో ఒక్కరికి 5 కేజీల బియ్యం,కేంద్ర ప్రభుత్వం భరిస్తుంటే, ఒక కేజీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని, గొప్పలు చెప్పుకోవడం మానేయాలి అని హితవు పలికారు.మోడీ చిత్రపటం లేకుండా రేషన్ షాపుల వద్ద హడావిడి చేస్తూ మేమే ఇస్తున్నాం.అని చెప్పుకుంటూ "సొమ్మొకరిది సోకొకరిది "అన్నట్టు వ్యవహరిస్తున్నారు.దాన్ని ఖండిస్తూ మండల కేంద్రంలో మండల అధ్యక్షుని సమక్షంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ,ప్రతి రేషన్ షాపులో మోడీ చిత్రపటాన్ని ఉండే విధంగా చూడాలనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్,తాలూరి లక్ష్మయ్య,అంబాల రామ్ గోపాల్,శ్రీరంగం సంపత్,రాంపల్లి రాజగోపాల్,గడ్డల సతీష్ లు తదితర బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం అందించడం ఒక గొప్ప వరం

**• మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్**



**పెద్దవంగర, ఏప్రిల్ 02(తొలి అక్షరం):** పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వడ్డెకొతపెల్లి పోచారం అవుతాపురం తో వివిధ గ్రామాల ఉచిత సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ చరిత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది.ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయాలని అత్యంత చారిత్రాత్మక నిర్ణయతీసుకున్నారని అన్నారు.మండలంలోని చిట్యాల,వడ్డేకొతపెల్లి, పోచారం, రామచంద్ర తండా గ్రామాలలో సన్న బియ్యం పంపిణీచేశారు.ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లాస్కార్ వివిధ గ్రామాల కార్యదర్శి లు ప్రత్యేక అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దంతలపెల్లి ఉపేందర్ సీనియర్ నాయకులు బండారి వెంకన్న. మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి. ముత్తినేని శ్రీనివాస్. మల్లికార్జునచారి. జాటోత్ వెంకన్న. రేషన్ షాప్ డీలర్స్. పల్లె వెంకన్న. జాటోత్ రమేష్. బానోత్ రమేష్.మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేరు కరుణాకర్. ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతరాములు. పోచారం గ్రామ పార్టీ అధ్యక్షులు. మద్దెలయాకన్న.వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీలు గ్రామ పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల యాకన్న, నాయకులు వేముల వెంకన్న, మద్దెల శ్రీనివాస్, జాటోత్ వెంకన్న, రేషన్ డీలర్లు జాటోత్ రమేష్ బానోత్ రమేష్,శ్రీనివాస్, మహేష్,జను,మద్దెల వెంకన్న రేషన్ కార్డు లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ప్రారంభం

**• టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్**







**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకొర్పోల్ డీలర్ పి,రమాదేవి – సుధాకర్ రేషన్ షాపులో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన, నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మండల తాసిల్దార్ రాజకుమార్, నెక్కొండ మండల ఎంపీడీవో, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, చిన్నకోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్,గంగపురి చంద్రమౌళి,బత్తిని ఎల్లయ్య, తొగరు రాజు, గంగపురి రాము,పులి రాధిక- రాజు, కొయ్యడ ఐలయ్య, పులి రంజిత్, కునుసోతు శ్రీనివాస్, భూక్య హరిలాల్,గుగులోతు శ్రీనివాస్, అన్నబోయిన రమాదేవి- రాజు, ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్, బొడ్డుపల్లి యాకయ్య, ఆత్మకూరు సారంగపాణి, జంపాల వెంకన్న,బానోతు మోహన్, మరియు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదురబోయిన కమలమ్మ – కొమ్మాలు,యువకులు యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గుండెపుడి గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలు

**• గౌడులందరూ ఐకమత్యంతో ఉండాలి గౌడ కుల అధ్యక్షుడు రేఖ శ్రీనివాస్**

**• రాబోయే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఐక్యతతో ముందుకు వెళ్లాలి**



**తోలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 2:** గౌడ సంఘం కుల అధ్యక్షుడు రేఖ శ్రీనువాస్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుల వీరుడు సంపన్న వర్గాల ఆశాజ్యోతి పోరాటా యోధుడు చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు బుధవారం మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి విశేష కృషి చేసిన విగ్రహ దాత భయ్యా సోమన్నకు అలాగే కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు అంతేకాకుండా గౌడ సంఘం సభ్యులందరూ ఒకే తాటిపైన ఉండాలన్నారు. గౌడ కులస్తులందరూ ఐకమత్యంగా ఉన్నట్లయితే ఏదైనా సాధించవచ్చు అన్నారు అలాగే పార్టీలు వేరు అయినప్పటికీ రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో అందరం ఐకమత్యంగా ఉండి మన సత్తా చాటాలి అన్నారు ప్రభుత్వం పాపన్న గౌడ్ చరిత్ర పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది అన్నారు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా గా నామకరణం చేయాలి అనీ డిమాండ్ చేశారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్వాదినం చేసుకున్న 21 కోటలను పునర్ నిర్మాణం చేసి పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలి అని కోరారు అలాగే ట్యాంక్ బండ్ పైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలి అని కోరారు జఫర్ గడ్ మండలం లో గల పాపన్న గౌడ్ స్వాధీనం చేసుకున్న కోట పూర్తిగా ధ్వంసం అయ్యింది దానిని పునర్ నిర్మణం చేసి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి అన్నారు అదేవిధంగా పాపన్న గౌడ్ చరిత్ర పాఠ్య పుస్తకాల లో పొందపర్చి బోధించాలి నేటి తరానికి ఆయన ఎవరో ఆయన చేసిన త్యాగం ఏంటో తెలియజెప్పాలి అన్నారుఈ కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ గౌరవ అధ్యక్షులు బోడపట్ల సుధాకర్ గౌడ్, పెద్ద గౌడ్ బోడపట్ల రవి, ప్రధాన కార్యదర్శి రేఖ ఉప్పలయ్య , సోమ గాని శ్రీను గౌడ్ యూత్ అధ్యక్షుడు బోడ పట్ల చిరంజీవి, రేఖ ప్రవీణ్ , కమిటీ సభ్యులు రేక వెంకన్న గౌడ్ గుండాగాని ఉప్పలయ్య ,రేఖ నరేష్ ,సోమ గాని గణేష్ ,బయ్య గణేష్, భయ్యా గణేష్, తండా నాగేష్ గజ్జల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పేదలందరికీ పంపిణీ చేయాలి

**• మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర**

**తోలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 2:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర డీలర్లకు సూచించారు. బుధవారం మరిపెడ మండలం వీరారం, భూక్యతండ రేషన్ దుకాణాలను ఆర్ఐ ముందుగా సందర్శించారు. కోటాకు అనుగుణంగా బియ్యం నిలువలపై ఆరా తీశారు. ఆయా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్ల తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ వివరాలను పరిశీలించారు. అనంతరం స్థానిక నాయకులు, డీలర్లతో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా అర్హులైన ప్రతి కార్డుదారుడికి సన్నబియ్యం అందించాలన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొల్లం కొమరయ్య, ఏర్పుల లింగయ్య, రేషన్ డీలర్ బుర్ర యాదగిరి, నల్లాల వెంకన్న, వీఆర్ఏ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



